# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

సోమవారం 19.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (క.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190



## ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రివా? ముఠా నాయకుడివా అని ధ్వజమెత్తారు. సీఎం గానే కాదు.. హోం మంత్రిగా కూడా ఉన్నావన్న సోయి కూడా లేకుండా బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన రాజ్యాంగ బద్ధమైన బాధ్యతను మరిచి, అసాంఘిక చర్యలను, నేరాలను ప్రోత్సహించేలా మాట్లాడటానికి కనీసం సిగ్గనిపించడం లేదా అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణలో పదేళ్లపాటు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణలో నేడు అరాచక పర్వానికి ద్వారాలు తెరిచే వారు రాజ్యమేలడం తెలంగాణకు పట్టిన దరిద్రమని విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెలనిండా గులాబీ జెండాపై చెక్కుచెదరని అభిమానాన్ని చూసి ముఖ్యమంత్రి మైండ్ బ్లాక్ అయినట్టు స్పష్టమవుతోందని అన్నారు. రెండేళ్లలోనే అట్టర్ ఫ్లాప్ పాలనతో పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న మీకు పూర్తిగా మతిభ్రమించిందని ఇవాల్టి సభ సాక్షిగా తేలిపోయిందని అన్నారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే ఆగమేఘాల మీద కేసులు పెట్టి, అరెస్టులు చేసే పోలీసుశాఖ, రాష్ట్ర డీజీపీ గారు, ఇవాళ ముఖ్యమంత్రి చేసిన ఈ తీవ్రమైన (మిగతా 6లో..)

# వేమూరి అల్లింది కట్టుకథ..పిట్టకథ



**ఏ మాత్రం జ్ఞానం లేకుండా ఇలాంటి రాతలు రాస్తరా?**

**వెనుక ఎవరుండి రాయించారో త్వరలోనే బయటపెడుతా**

**రాష్ట్ర ఆస్తులపైకి ఏ గద్దలనూ రానివ్వ**

**దిగజారుడు పనులు చేసేంత వీక్ క్యారెక్టర్ నాది కాదు**

**40 ఏండ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఏదో గాలికి రాలే**

**ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిప్పులు**

నైని బొగ్గుగని టెండర్ల వ్యవహారంలో తనపై ఆంధ్రజ్యోతిలో తప్పుడు రాతలు రాశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తంచేశారు. రాధాకృష్ణ రాసింది పిట్టకథ.. కట్టుకథ అని మండిపడ్డారు. ఆంధ్రజ్యోతివి అభూత కల్పనలని, ఈ రాతల విషయంలో తాను రాధాకృష్ణతోనే తేల్చుకుంటానని ఘాటువ్యాఖ్యలు చేశారు. వెనుకాల ఎవరుండి రాయించారో త్వరలోనే బయ టపెడతానని స్పష్టంచే శారు. 4

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

**కేబినెట్ గ్రీన్ సిగ్నల్**

**జిల్లాల పునర్ వ్యవస్థీకరణ కోసం రిటైర్డ్ జడ్జితో కమిషన్**

**పాట్లాపూర్ఎత్తిపోతల పథకానికి కేబినెట్ ఆమోదం**

**మేడారం, జనవరి18:**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మేడారంలో ఆదివారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మేడారంలో రెండున్నర గంటల పాటు మంత్రి మండలి సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా 18 అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరిలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ కోసం రిటైర్డ్ జడ్జితో కమిషన్ వేయాలని కేబినెట్ నిర్ణయించింది. పొట్లాపూర్ఎత్తిపోతల పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. మేడారంలో శాశ్వత భవనాల నిర్మాణానికి ఆమోదించింది. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేబినెట్ భేటీకి సంబంధించిన విషయాలను మంత్రి సీతక్క వెల్లడించారు. రాష్ట్ర కేబినెట్‌నే మేడారానికి తీసుకొచ్చామని తెలిపారు. ములుగు ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకురాబోతున్నామని వెల్లడించారు. సీఎంకు, ఈ గుడికి కుటుంబ బంధం లేదని, కుల బంధం లేదని.. ఇది భావోద్వేగ బంధమని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి.. చరిత్రలో నిలిచిపోతారని ప్రశంసించారు.



సమ్మక్క – సారలమ్మ ఘనకీర్తి తనకు దక్కడం సంతోషకరంగా ఉందని వ్యాఖ్యానించారు. కేబినెట్‌లో చారిత్రక నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు. రూ.143 కోట్లతో ములుగుకు లిఫ్ట్ ద్వారా గోదావరి జలాలను తీసు కురావాలని కేబినెట్‌లో నిర్ణయించామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## టీడీపీని దెబ్బకొట్టింది కేసీఆరే



**తెలంగాణలో ఆ పార్టీ లేకుండా చేసిండు..**

**ప్రతిగా బీఆర్ఎస్ జెండా దిమ్మెలు కూల్చండి**

**తెలంగాణలో ఉన్న ఎన్టీఆర్ అభిమానులు, చంద్రబాబు అనుచరులకు ఇదే నా విజ్ఞప్తి**

**ఖమ్మంలో టీడీపీ శ్రేణులకు రేవంత్ పిలుపు**

6

# గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఓటర్ జాబితాలో అవకతవకలు

**- మున్సిపల్ అధికారుల తీరుపై బీజేపీ నాయకులు కమ్మరి శ్రీనివాస్ ఆరోపణలు**
**- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం**
**- న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్న కమ్మరి శ్రీనివాస్**




**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**
తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓటర్ జాబితా తయారీ, వార్డుల విభజన, కొత్త ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నాయని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ 6వ వార్డు బీజేపీ నాయకులు కమ్మరి శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నాయకులు, ప్రస్తుత అధికార పార్టీ నాయకుల ఒత్తిడులకు లోబడి మున్సిపల్ అధికారులు పనిచేస్తూ, తమ ఇష్టానుసారంగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధమైన వైఖరి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రజలకు తీవ్ర అన్యాయాన్ని కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు బలపడుతున్న తీరు, ప్రతి వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాదరణ పొందుతున్న వాస్తవాన్ని ఓర్చుకోలేని అధికార పార్టీ, గత ప్రభుత్వానికి చెందిన కొందరు నాయకులు, బీజేపీపై అణిచివేత ధోరణిని అవలంబిస్తున్నారని విమర్శించారు. ఇది రాజ్యాంగ స్పూర్తికి పూర్తిగా విరుద్ధమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల బలోపేతం, సమాన హక్కుల కల్పన కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ అధికారులు వ్యవహరిస్తున్న తీరు అమానుష్యమని ఆయన తీవ్రంగా ఖండించారు. గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓటర్ జాబితా, వార్డుల విభజనలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా, తుది జాబితా విడుదల చేయడంలో బి.ఎల్.ఓలు సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఈ అవకతవకలపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసి, న్యాయం జరిగే వరకు తన పోరాటాన్ని కొనసాగిస్తానన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**వాస్తవం : చిగురుమామిడి:**
రాష్ట్ర రోడ్డు రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలంలోని నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నవాబుపేట పల్లె దవాఖాన వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు,చర్మ సంబంధిత పరీక్షలు,బిపి,షుగర్, వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచిత మందుల పంపిణీ చేస్తామన్నారు. మహిళలకు ఆరోగ్య మహిళా పరీక్షలు నిర్వహించి తగు వైద్య జాగ్రత్తల సలహాలు సూచనలను ఇస్తామన్నారు. గ్రామస్తులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరానికి తమ వెంట ఆధార్ కార్డు,ఫోన్ వెంట తెచ్చుకోవాలన్నారు.

# ఆరెకటికల ఆత్మీయ సభకు తరలిరండి

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**
రాష్ట్ర ఆరెకటిక అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లో ఆరెకటికల ఆత్మీయ సభ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాల్‌నగర్‌లో జరగనుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సభకు రాష్ట్ర ఆరెకటిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు భూమిపల్లి అశోక్ నాయకత్వం వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లుతో పాటు ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన వారిని కూడా ఘనంగా సన్మానించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతీన్మార్ మల్లన్న (ఎంఎల్సీ),బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు శీనన్న,బీసీ కమిషన్ చైర్మన్ హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆరెకటికల స్థితిగతులు, మేకల అంగళ్లలో జరుగుతున్న దోపిడీ- అరాచకాలు, ఆరెకటికల వాటా ఆరెకటికలకే దక్కాలి అనే అంశాలపై చర్చించనున్నారు. వీడీసీల నియంత్రణ కోసం రాష్ట్ర అభివృద్ధి సంఘం అనేకసార్లు ఉద్యమాలు చేసిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. ఆరెకటికల ఐక్యత మరింత బలపడాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు భూమిపల్లి అశోక్ మాట్లాడుతూ ఇక ముందు అన్ని మండలాల్లో ఆరెకటిక




లను కలుపుకుంటూ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ సభకు తప్పకుండా హాజరై ఆరెకటికల హక్కుల కోసం నిలబడాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాలు కార్ శ్రీనివాస్ కోరారు. 20వ తేదీన హైదరాబాద్‌కు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆరెకటికీలకు పిలుపునిచ్చారు.

## ఘనంగా మాఘ అమావాస్య



**వాస్తవం :ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గుట్టమీద జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేశారు. ఉదయం పంతులు విశ్వక్సేన ఆరాధన మరియు త్రివిక్రమ రామాచారి , మాధవాచారి, విష్ణు చారి, కేశవా చారి , విజయ్ చారి పంచారాత్ర ఆగమమం శాస్త్ర ప్రకారం లక్ష్మీ కేశవ పెరమాండ్ల స్వామి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించే భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ కేశవ పెరుమాండ్ల ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పారేపల్లి రామిరెడ్డి వైస్ చైర్మన్ ముత్యాల ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పందిర్ల లింగం గౌడ్ కోశాధికారి గంప నరేష్ గుప్తా. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఖమ్మం తరలిన మోత్కూర్ పట్టణ సిపిఐ పార్టీ శ్రేణులు

**వాస్తవం :మోత్కూర్**
ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు ఆదివారం రోజున మోత్కూరు మండలంలోని వివిధ గ్రామాలలోని మోత్కూర్ పట్టణం నుండి బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమానికి మోత్కూర్ మండల సిపిఐ పార్టీ కార్యదర్శి అన్నెపు వెంకట్ గీత పనివాళ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య తాడూరు లక్ష్మీ నరసయ్య గొలుసుల యాదగిరి పోచం కన్నయ్య జంగ నరసయ్య పట్టణ కార్యదర్శి బోయినప్పలయ్య పెండెం వెంకటేశ్వర్లు జల్ది రాములు కడమంచి వీరస్వామి తదితర పార్టీ శ్రేణులు తరలి వెళ్ళారు.

# మాజీ ముఖ్యమంత్రి ఎన్టీయార్‌కు ఘన నివాళి

**వాస్తవం :మోత్కూర్**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రేడ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి గా ఆయన చేసిన ప్రజా సేవలు బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిరుపేదలకు రెండురూపాయలకు కిలో బియ్యం లాంటి ప్రజా సంక్షేమ పథకాలు జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు దాసోజీ సత్యనారాయణ చారి , జిల్లా నాయకులు మెంట.ఎల్లేష్ ,మండల ప్రదాన కార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు ,టౌన్ తిరుపతి అధ్యక్షుడు ఎండి గాలీబు , టౌన్ కార్యదర్శి గొడిశాల శ్రీ నుగౌడ్ , దేవర మల్లయ్య , చెరుకు దశరథ ,అచ్చి అయ్యావార్లు , కుంచాల నాగార్జున పాల్గొన్నారు.





# అనుకున్నదే నిజమవుతోందా ?

## త్వరలో పార్టీ పునర్నిర్మాణం తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ముందే చెప్పిన 'వాస్తవం'

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**

అనుకున్నదే నిజమవుతోంది..పార్టీ వర్గాల సమాచారం మేరకు ముందే "వాస్తవం" ఇచ్చిన ప్రత్యేక కథనం నిజం కాబోతోంది.తెలంగాణలో కని పించకుండా పోయిన తెలుగుదే శం పార్టీ పునర్నిర్మాణం కాబోతోంది. సంక్రాంతి పండుగ తర్వాత పార్టీ పునర్నిర్మాణంకు సంబంధించిన సన్నాహాలు మొదలు పెట్టనున్నట్లు పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకు న్నట్లు సమాచారం ప్రస్తుతం తెలం గాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత రా ష్ట్రంలో ఎక్కడ కూడా టీడీపీ ఊసే లేకుండా పోయింది. ఆ పార్టీ గురిం చి కనీసం చర్చించిన వాళ్ళు లేరు. రాష్ట్రం ఏర్పడిన తరువాత టీడీపీ నాయకులు, కార్యకర్తలు హఠాత్తుగా కనుమరుగై పోయారనే చర్చ జరి గింది. అయితే పార్టీ క్యాడర్ లోని కొందరు సీనియర్ నేతలు మాత్రం గత టీఆరఎస్ (బీఆర్ ఎస్), కాంగ్రెస్ పార్టీల్లో చేరారు. కాగా ఇదే అంశంపై "వాస్తవం" పత్రి కలో ఈనెల 4న ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు తెలంగాణ రాష్ట్రంలో తెలు గుదేశం పార్టీని తిరిగి బలోపేతం చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ ప్రస్తుతం ప్రత్యేక రాష్ట్రంలో లక్షా ఎనభై వేల మంది పార్టీ సభ్యత్వం కొనసాగుతున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. పార్టీ బలోపేతం అ యితే సభ్యత్వం మరింత రెట్టింపు అవుతుందని అధిష్టానం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. 2023లో తెలం గాణ పార్టీ అధ్యక్షుడు రాజీనామా చేయడం, ఆ పార్టీ ముఖ్య అధ్య క్షుడు, ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అరెస్ట్ కావడం వంటి పరిణామాల నేపథ్యంలో చంద్రబాబు నాయుడు ఏపీ పైనే ఎక్కువ దృష్టి సారించారు. తాజాగా తెలుగుదేశం పార్టీని మళ్ళీ తెలంగాణలో పునర్నిర్మాణం చేయాలని సంకల్పించారు. అయితే రాష్ట్రంలో నాలుగు జోన్లు ఏర్పాటు చేసి ఒక్కో జోన్ కు ఒక్కో ఇంఛార్జీని నియమించి తెలుగుదేశం పార్టీ రాష్ట్రమంతా విస్తరించే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలని భావిస్తోంది. క్రమ శిక్షణకు మారుపేరైన తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే పట్టుగొమ్మలని అధిష్టానం నాయకత్వం పట్ల కా ర్యకర్తలు అంకిత భావంతో పనిచే స్తారని, గత వైభవాన్ని తెలంగాణలో తీసుకొస్తారని హైకమాండ్ నమ్ము తోంది. కొత్త పాత క్యాడర్ కలయి కతో పార్టీ అభివృద్ధి పథంలో నడు స్తుందని సీనియర్లు కొంతమంది ఆశాభావం వ్యక్తం చేశారు.

**పార్టీలోకి జంప్...!**

తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేందుకు సీనియర్ నాయకులు, కార్యకర్తలు



కొందరు రంగం సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్‌ను ఢీకొనే సత్తా ఒక్క తెలు గుదేశం పార్టీకే ఉందని పలువురు సీనియర్ నేతలు ధీమా వ్యక్తం చే స్తున్నారు. ఈ నేపథ్యంలో ఇతర పా ర్టీలకు వలస పోయిన వారంతా మ ళ్ళీ తెలుగుదేశం పార్టీలోకి రావడా నికి ఆసక్తి చూపుతున్నారని పలు వురు సీనియర్లు కొందరు సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో టీడీపీ తిరిగి పుంజుకొంటుంది.

గతంలో కంటే ఈసారి బాగా పని చేస్తామని చెబుతున్నారు. అయితే మంచి నాయకుడిని తెలంగాణ అధ్యక్షుడిగా నియమించాలని కోరుతున్నారు.

---

## సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం : వాస్తవం**

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఈనెల 28 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క సారక్క జాతర పో స్టర్‌ను ఎలవతిచండిలోని ప్రజాభవన్లో ఆదివారం మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే సమ్మక్క సా రక్క జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహ కులకు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి వన దేవతల అనుగ్రహం పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్ర మంలో కేశవపట్నం సమ్మక్క సారక్క జాతర చైర్మన్ గుర్రం స్వామి గౌడ్, టెంపుల్ కార్య నిర్వహణ అధికారి మారుతీ రావు, శంకరపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ధర్మకర్తలు గొడిశాల శ్రీనివాస్, గుర్రం బుచ్చయ్య గౌడ్, గుర్రం శ్రీనివాస్, జనగాం శ్రీని వాస్,బొజ్జ కోటి, మేకల కోటి, షారుక్ పాల్గొన్నారు.






## రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేంటి?



**నేటికి నోచుకొని ఆరు గ్యారెంటీలు కళ్యాణలక్ష్మి తులం బంగారం ఏది ఆడబిడ్డలకు రూ.2500 ఎవరికైనా ఇచ్చారా మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్**

**వాస్తవం : మరిపెడ**

కాంగ్రెస్ రెండేళ్ల పాలన తేలిపోయిందని ఆరు గ్యారెంటీలు అటుకెక్కినట్లు మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్ ఆరోపిం చారు. ఆదివారం మరిపెడ మున్సిపల్ కేంద్రం లోని వివిధ వార్డుల్లో ఆయన పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మ న్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ఆ యా వార్డుల ప్రజలు , పార్టీ శ్రేణులతో మాట్లాడారు. రెండేళ్ల పాలన ఎలా ఉం దో ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. క ళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం ఎంత మందికి అందిందని.. ప్రతి ఇంటి ఆడబిడ్డకు రూ.2500లు ఆసరా పింఛ న్లు రూ4వేలు, అంగవైకల్యం కలిగిన వారికి రూ.6000వేలు ఎక్కడైనా ఇచ్చా రా అని ప్రజలను అడిగి తెలుసుకున్నా రు. దీంతో మహిళలు లేదంటూ సమా ధానం ఇచ్చారు. రైతు బంధు పథకం రూ.15000వేలు ఇవ్వటం లేదని పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదని రెడ్యా నాయక్ విచారం వ్యక్తం చేశారు. రెం డు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ తన అసమర్థతను నిరూపించుకున్నా రు. అధికారం కోసం అలవికాని 420 హామీలు ఇచ్చి అమలు చేయలేక అపసో పాలు పడుతుందన్నారు. డోర్నకల్‌ని యోజక వర్గం స్థానికేతురుల పాలనలో వెనుకబాటుకు గురైందని విచారం వ్య క్తం చేశారు. మరిపెడ పట్టణాన్ని అభివృ ద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో పుర పాలక కేంద్రంగా ఏర్పాటు చేసి కోట్లాది నిధులు మంజూరి చేసి సుస్థిరమైన ప్రగ తి సాధించేలా కృషి చేసినట్లు తెలిపారు. పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసు పత్రి మంజూరి చేయించి అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుతో శంకుస్థాపన చేయించినట్లు పేర్కొన్నారు. మరిపెడ సబ్ కోర్టు మం జూరి చేసి స్థల పరిశీలన చేశామని పే ర్కొన్నారు. అనునిత్యం ప్రజలకు అం దుబాటులో ఉండి అభివృద్ధి లక్ష్యంగా పని చేశానని స్పష్టం చేశారు. డోర్నకల్ పరాయి పాలన లో అన్ని వర్గాల్లో వెను కబాటుకు గురవుతుందని ఇది తనకెం తో ఆవేదన కలిగిస్తుందన్నారు. రానున్న పురపాలిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓ టు వేసి మన పాలన మనం చేసుకుం దని ఓటర్లను అభ్యర్థించారు. అందు బాటులో ఉండేది అభివృద్ధి చేసేది ఎవ రో ప్రజలు ఆలోచన చేయాలని కోరా రు. కార్యక్రమంలో మాజీ ఒడిసిఎం ఎస్ చైర్మన్ కుర్ర మహేందర్ రెడ్డి, మా జీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు, తేజ వాతు రవీంద్ర నాయక్, ఉగ్గంపల్లి స ర్పంచ్ ఆయుబ్ పాషా, పానుగోతు వెం కన్న, జాటోత్ బాలాజీ, మాచర్ల భద్ర య్య, ఎల్వి వెంకన్న, సయ్యద్ లతీఫ్, మక్సూద్, దిగజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ అల్లింది కట్టుకథ..పిట్టకథ

**ఏ మాత్రం జ్ఞానం లేకుండా ఇలాంటి రాతలు రాస్తారా?**

**వెనుక ఎవరుండి రాయించారో త్వరలోనే బయటపెడుతా**

**రాష్ట్ర ఆస్తులపైకి ఏ గద్దలనూ రానివ్వ**

**దిగజారుడు పనులు చేసేంత వీక్ క్యారెక్టర్ నాది కాదు**

**40 ఏండ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఏదో గాలికి రాలే**

**ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిప్పులు**

**హైదరాబాద్, జనవరి 18 :** నైని బొగ్గుగని టెండర్ల వ్యవహారంలో తనపై ఆంధ్రజ్యోతిలో తప్పుడు రాతలు రాశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తంచేశారు. రాధాకృష్ణ రాసింది పిట్టకథ.. కట్టుకథ అని మండి పడ్డారు. ఆంధ్రజ్యోతివి అభూత కల్పనలని, ఈ రాతల విషయంలో తాను రాధాకృష్ణతోనే తేల్చుకుంటానని ఘాటువ్యాఖ్యలు చేశారు. వెనుకాల ఎవరుండి రాయించారో త్వరలోనే బయటపెడతానని స్పష్టంచేశారు.ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మీడియా సమావేశంలో భట్టి మాట్లాడుతూ తనపై జరుగుతున్న ప్రచారంపై నిప్పులు చెరిగారు. 'కథనంలో నా పేరును పెద్ద అక్షరాలతో ప్రస్తావించారు. ఏ మాత్రం జ్ఞానం లేకుండా ఇలాంటి వార్తలు రాయడమేంది?' అని ప్రశ్నించారు. 'మీకు, ఇతర మీడియా సంస్థలకు ఏం వైరముందో తెలియదు. మీ మధ్యలోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తుల వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లొద్దు. ఏ చానల్ అయినా ప్రజాప్రతినిధుల వ్యక్తిగత ఇమేజ్‌ను దెబ్బతీయవద్దు. రాధాకృష్ణ లాగా ఏది పడితే అది రాయలేను. మాట్లాడలేను. ఎక్కడ చూసి.. ఎక్కడ కూర్చొని రాశాడో తేలుస్తా' అని హెచ్చరించారు.తాను 40 ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్నానని భట్టి విక్రమార్క చెప్పారు. చట్టసభలు, ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పోరాటాలు చేసి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. తాను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో సన్నిహితంగా ఉండటంతో రాధాకృష్ణకు నచ్చక వైఎస్‌పై కోపంతో తనపై ఈ రాతలు రాసినట్టుగా కనిపిస్తున్నదని ఆరోపించారు. వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించడం కోసమో, అధికార హోదాను అనుభవించడం కోసమో తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రత్యేక లక్ష్యం కోసం వచ్చానని చెప్పారు. తాను బాధ్యతల్లో ఉన్నంత కాలం తెలంగాణ ఆస్తులపైకి ఏ గద్దలనూ రానివ్వనని చెప్పారు.'నీచ నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం కట్టుకథలు సృష్టించి, షికార్లు చేయించే వీక్ క్యారెక్టర్ నాది కాదు. మీ అవసరాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు' అని భట్టి ఫైర్ అయ్యారు. చెడ్డ పేరు వచ్చే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు. తాను



ఆత్మగౌరవంతో బతుకుతున్నానని, చిల్లర కథనాలతో భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని మండిపడ్డారు.టెండర్ల నిబంధనలు సింగరేణి బోర్డు ఖరారు చేస్తుందని చెప్పారు. గనులు క్లిష్ట ప్రాంతాల్లో ఉంటాయని, ఫీల్డ్ విజిట్ అనే నిబంధన పెడతారని, పబ్లిక్ సెక్టార్ సంస్థ ల్లోనూ ఈ నిబంధన ఉన్నదని తెలిపారు. 'ఇష్టం వచ్చినట్టు రాయడం కాదు. ముందుగా తెలుసుకోవాలి' అని చురకలంటించారు. ఆరోపణలతో టెండర్లు రద్దు చేయాలని సూచించినట్టు తెలిపారు.

## కొరటపల్లి సర్పంచ్‌కి ఘనంగా సన్మానం

**హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**



**వాస్తవం :రామడుగు**

ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో కోరటపల్లి సర్పంచ్‌కి ఘన సన్మానం హర్యానా మాజీ గవ ర్నర్  బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ కురుమలు అన్ని రంగాలలో ముందు ఉండాలని రాజకీయంగా రాణిం చాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కామ మల్లేష్, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, తూముకుంట అరుణ్ కుమార్,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.


## ఘనంగా దుబ్బ రాజన్న జాతర

**భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**శ్రీ సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి నాగం కుమార్**

**వాస్తవం:చందుర్తి**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం శివారులోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మాఘ అమావాస్య  సందర్భంగా ఆదివారం దుబ్బ రాజన్న జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామం తో పాటు మర్రిగడ్డ, చందుర్తి, మల్యాల, తదితర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ పాల్గొని ఆలయంలోని సీతారామచంద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లాడుతూ.... ప్రతి సంవ



త్సరం మాఘ అమావాస్యం సందర్భంగా గ్రామంలో జరిగే ఈ జాతర ఉత్సవానికి మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకుంటారని, కోరిన కోరికలను తీర్చే కొండంత దేవుడు సీతారామచంద్ర స్వామి అని, స్వామి వారి కృపా కటాక్షాలు మండల ప్రజలపై ఉండి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. జాతర మహోత్సవంలో భక్తులు మొక్కలు సమర్పణ అంతరం సహపంక్తి భోజనాలు చేసుకున్నారు. చిరు వ్యాపారులు తినుబండారాలు, బొమ్మలు ఏర్పాటు చేసుకోగా కొనుక్కున్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో భక్తి తన్మయత్వం నెలకొంది. జాతరకు గ్రామ పంచాయతీ పాలక వర్గం, ఆలయ కమిటీ అన్ని ఏర్పాటు చేశారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



## ఘనంగా స్వర్గీయ ఎన్టీరామారావు

# 30వ వర్ధంతి



**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ అయ్యప్ప టెంపుల్ చౌంస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు, వేసి నివాళులు అర్పించిన అభిమానులు,ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల నాయకుడుగా నిరుపేద గుండెల్లో దేవుడిగా ఆనాడు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,రూపాయికి కిలో బియ్యం,జనతా వస్త్రాలు, నిరుపేదలకు ఇండ్లు, బీసీలకు,33/- శాతం రిజర్వేషన్లు, ఆడ బిడ్డలకు, ఆస్తిలో హక్కు సినీ రంగంలో,పౌరాణిక, జానపద,సాంఘిక,రాజకీయ,చిత్రాల్లో నటించి,శ్రీరాముడు గా,శ్రీకృష్ణుడుగా,దుర్యోధనుడుగా,కర్ణుడుగా,నటించి ప్రజల గుండెల్లో,దేవుడిగా నిలిచినా ఘనత ఎన్టీ రామారావు దక్కింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్, భూతగడ్డ సంపత్,కనగర్తి సర్పంచ్,ఎడవల్లి శంకర్, తూముల శ్రీనివాస్,గోపి, శ్రీపతి ప్రభాకర్,బూత్ కురి నర్సింగు,మహమ్మద్ సలీం, ఆసిఫ్,కలువల శంకర్, పాల గోపాల్,దేవరకొండ రాజు,నక్క సంతోష్, ముక్కెర రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ ఎత్తివేస్తే ఉద్యమం తప్పదు

### -సంగిశెట్టి దేవదాస్



**వలిగొండ: వాస్తవం**

మండలం పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఉన్న పోస్టా ఫీస్ ఎత్తివేసేందుకు అధికారులు నిర్ణయించడం పట్ల వలి గొండ మాల మహానాడు నాయకులు సంగిశెట్టి దేవదాసు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ నిర్ణయాన్ని వెంటనే వెన క్కి తీసుకోవాలని, లేనియెడల భారీ ఉద్యమం చేపట్టక తప్ప దని హెచ్చరించారు. దాదాపు 40 సంవత్సరాల నుండి గ్రా మంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్ లో అనేకమంది ఖాతా దారులు ఉన్నారన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, వృద్ధులు, వికలాంగులు పెన్షన్లు పొందేందుకు ఈ కార్యాలయం పై పూర్తిగా ఆధారపడి ఉన్నారని ఆయన అన్నారు. గోపరాజు పల్లి గ్రామం నుండి పోస్ట్ ఆఫీస్ ను ఎత్తివేయడానికి కుట్ర లు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు కీలకమైన ఈ పోస్ట్ ఆఫీస్‌ను యధావిధిగా కొనసాగించాలని, ఎత్తివేతను ఉపసంహరించుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

### - ఈనెల 20న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద పోరుదీక్ష



**వాస్తవం : దౌల్తాబాద్:** తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన కళాకారుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని తెలంగాణ ఉద్యమ తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం రాజేష్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళాకారులు తమ హక్కుల కో సం రాజీలేని పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. తెలంగాణ అస్థిత్వాన్ని పల్లె నుండి ఢిల్లీ వరకు చాటిన ఘనత కళాకారులదే అని ఆయన కొనియా డారు. ఉద్యమ కళాకారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద ఉద్యమ కళాకా రుల పోరు దీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ ఛాంబర్ ప్రమాదకరం

### బర్రె దూడ మృతి

### మిషన్ భగీరథ అధికారులు

### ఇంత నిర్లక్ష్యమా..?



**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని లక్ష్మీ నారాయణ గోశాల ముందు గల మిషన్ భగీరథ పైపులైన్ చాంబర్ ప్రమాదకరంగా ఉంది. ఆ చాంబర్ గుంతలో పడి బర్రెదూడ మృత్యువాత చెందినట్లు రైతు అవార్వార్ హన్మండ్లు తెలిపారు. మేత కోసం తిరుగుతూ గుంతలో పడి దూడ మృతి చెందినట్లు పేర్కొన్నారు. నాలుగు రోజులుగా వెతకగా గుంతలో విగతజీవిగా కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాని విలువ రూ. 10వేలు వరకు ఉంటుందని పేర్కొన్నారు. కాగా మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యంగా గుంత పూడ్చకుండా వదిలేయశారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఈ చాంబర్ పూర్తిగా మూసివేసి ఉంచాలని లేనిచో ఇలాంటి ప్రమాదాలు పశువులకే కాకుండా చిన్నారి పిల్లలకు కూడా ప్రమాదాలు పొంచి ఉన్నాయని అన్నారు. దీనిని మిషన్ భగీరథ అధికారులు పరిశీలించి వెంటనే చాంబర్ పైన మూత బిగించాలని కోరుతున్నారు

# మామిడిపల్లిలో ఘనంగా మాఘ అమావాస్య జాతర

### మెట్ల పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వాస్తవం : వేములవాడ ఆర్ సి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్త త దేవాలయమైన శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం, మామిడిపల్లి (కోనరావుపేట మండలం)లో మాఘ అమావాస్య జాతర ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం ఉదయం 6:45 నిమిషాలకు మెట్ల పూజతో జాతరను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట వేములవాడ ఎఎస్పి రుత్విక్ సాయి , ఎంపీడీవో స్నిఘా రెడ్డి , ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, వైద్య బృందం పాల్గొన్నారు. జాతరకు విచ్చేసే వేలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు, సీసీ కెమెరాలు, మరుగు దొడ్లు, పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయాన్ని రంగురం గుల పూలతో అలంకరించడంతో పాటు విద్యుత్ దీపాలు, స్వామివారి చిత్రాలతో ఆలయం పరిసర ప్రాంతాలు మరియు సమీప కొండలను సుందరంగా తీర్చిదిద్దారు. జాతర ఏర్పాట్లు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

### తెలుగుజాతి గౌరవాన్ని చాటిన

## మహానేత ఎన్టీయార్

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**వాస్తవం : మంథని**

తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత స్వర్గీయ ఎన్టీ రామారావు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మంథని బొక్కలవాగుపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సినీ రంగంలో నటనకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్,రాజకీయాల్లో సామాన్యుడి స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికి తెలుగుప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకులు ఎన్టీఆర్ అని,ఆయన సేవలను తెలుగు రాష్టాల ప్రజలు మరిచిపోరని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.

### రాజకీయ పార్టీల సమక్షంలో

## వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా రాజకీయ పార్టీల సమక్షంలో రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డుల్లో రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ...సీపెక్ (తెలంగాణ సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వే) జనాభా వివరాల ఆధారంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, జీఓ నంబర్ 9, 14 అనుసరించి మున్సిపల్ వార్డులలో రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీడీపీని దెబ్బకొట్టింది కేసీఆరే

**ఖమ్మం, జనవరి 18:** 'తెలంగాణలో ఎన్టీఆర్‌కు అభిమానులు ఉన్నరు. చంద్రబాబుకు సహచరులు, అనుచరులున్నరు. వారందరికీ విజ్ఞప్తి ఒక్కటే.. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉండొద్దని కక్షగట్టి ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీసిన కేసీఆర్, బీఆర్ఎస్‌ను వంద మీటర్ల గోతి తీసి పాతిపెట్టాలి.. బీఆర్‌సోళ్ల గద్దెలు దిగాలి.. ఊర్లల్లో బీఆర్ఎస్ దిమ్మెలు కూలాలి.. బీఆర్ఎస్‌ను బొంద పెట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నది. అప్పుడే నందమూరి తారక రామారావుకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్లం అవుతాం. ఆ విధంగా మనం ముందుకుపోవాల్సిన అవసరం ఉన్నది' అని టీడీపీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆదివారం ఖమ్మం జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. ముందుగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల్లో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, వివిధ శాఖల మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల భవన నిర్మాణానికి, కూసుమంచిలో వంద పడకల దవాఖాన నిర్మాణానికి, మున్నేరు -- పాలేరు లింక్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేశారు.మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్, నర్సింగ్ కళాశాల భవనాలను ప్రారంభించారు. అనంతరం మద్దులపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ 'సంక్షేమ పథకాల అమలుతో పేదల గుండెల్లో ఇద్దరి పేర్లు శాశ్వతంగా నిలిచిపోయాయి. వారిని మనం స్మరించుకోవాలి. ఇవాళ నందమూరి తారక రామారావు వర్ధంతి. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలి.. వారి కండ్లల్లో ఆనందం చూడాలని రెండు రూపాయాలకే కిలో బియ్యం ఇచ్చారు. ఆ రోజు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కిలో బియ్యం పథకాన్ని మేం కొనసాగిస్తున్నం..నాడు వైఎస్సార్ రైతులకు 7 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. వారి స్ఫూర్తితో నేడు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం' అని చెప్పారు.'మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వర్ రావుతో కలిసి వివిధ గ్రామాల్లో పల్లెపల్లెకు టీడీపీ కార్యక్రమాలు తీసుకెళ్లినం' అని గుర్తుచేసుకున్నారు. బీజేపీ ఆనవాళ్లు ఖమ్మంలో లేవని, ఏకలింగం తోకలింగంను ఇక్కడికి రానివ్వలేదని, ఖమ్మం జి



ల్లాలో ఆ పార్టీని నిషేధించారని తెలిపారు. తులసివనంలో గంజాయి మొక్కలాంటి బీజేపీని ఎక్కడైనా గెలిపిస్తే ప్రాజెక్టులను నిలిపివేసే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004 వరకు టీడీపీ అధికారంలో ఉన్నదని, 2004 నుంచి పదేండ్లపాటు రాజశేఖర్‌రెడ్డి పాలన కొనసాగిందని, 2014 నుంచి 23 వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నదని, అలానే రానున్న పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు.సింగరేణి బొగ్గు గనుల టెండర్ల విషయంలో కుంభకోణం జరిగిందని, దాని వెనుకాల భట్టి విక్రమార్క హస్తం ఉన్నదని ఆంధ్రజ్యోతి దినపత్రిక కొత్త పలుకులో వచ్చిన కథనంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. 'సింగరేణిలోకుంభకోణం జరిగింది.. బొగ్గంతా మాయమైందని కొన్ని పత్రికలు రాస్తున్నయి. నేను ఆ పత్రికలకు, టీవీలకు, సోషల్ మీడియా వాళ్లకు, రాజకీయ పార్టీ నాయకులకు చెప్పదలచుకున్నా. అనవసర ప్రచారాన్ని కల్పించి, అపోహాలు కల్పించి, ప్రతిపక్షాలు బలపడడానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకారం చేస్తున్నారు. మీకు మీడియా పంచాయితీలుంటే తలుపులు మూసి కొట్టుకోండి.. లేకపోతే ఒకరిపై ఒకరు బురద జల్లుకోండి.. ఆంబోతులు కొట్లాడితే లేగదూడల కాలు విరిగాయట.యజమానులు కొట్లాడుకుంటే మీరు కొట్లాడుకోండి.. మా మంత్రులను బద్నాం చేయకండి.. లాగకండి. మీరు రాస్తున్న రాతలు, చూపులు శుక్రాచార్యుడికి, మారీచుడికి, సుబాహుడికి సహకారం అందించినట్టు ఉంటది. ఒక్కసారి ఆలోచన చేసి వాస్తవాలను తెలుసుకొని, రాసే ముందు మమ్మల్ని వివరణ అడగండి. మా మంత్రుల మీద ఏదైనా రాసే ముందు నా వివరణ అడగండి' అని రుసరుసలాడారు.

## ముఖ్యమంత్రివా..?
# ముఠా నాయకుడివా..

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలపై చర్య తీసుకో వాలని బీఆర్ఎస్ పక్షాన కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండి, తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనక ఉన్న అసలు కుట్ర కూడా తెలంగాణ సమాజానికి ఇవాళ అర్థమైపోయిందని అన్నారు. గత రెండేళ్లుగా పాత బాసు ఆదేశాల మేరకే తెలంగాణకు తీరని నష్టం చేసేలా జలహక్కులను కాలరాశారని ఇవాళ చేసిన ప్రకటనతో మీ నిజస్వరూపం బట్టబయలైందని తెలిపారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని స్పష్టమవడంతోనే దాని నుంచి ఏ క్షణానైనా బయటకు దూకేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు కూడా రుజువవుతోందని అన్నారు. బీఆర్ఎస్ ను రాజకీయంగా ఎదుర్కోలేక ఓవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు తెలంగాణ ప్రజలు తరిమికొట్టిన టీడీపిని ఈ గడ్డపైకి తెచ్చే నీ పన్నాగాలను నాలుగు కోట్ల సమాజం తప్పకుండా తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. నీళ్ల నుంచి మొదలుకుని నిధులు, నియామకాల వరకూ తెలంగాణను పాతాళంలోకి నెట్టిన కోవర్టు రాజకీయాలకు, రాష్ట్రానికి చేసిన ద్రోహానికి సీఎం రేవంత్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

## అధ్యక్షురాలి పదవిని వరించిన
## కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్



వాస్తవం: జూబ్లీహిల్స్

అఖిలభారత యాదవ మహాసభ సంఘం తెలంగాణ రాష్ట్రం నాగపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొనసాగుతుంది. ఈ సంఘం సెంట్రల్ ఆఫీస్ ఘజియాబాద్ లో ఉంది. స్టేట్ ఆఫీస్ తెలంగాణ రాష్ట్రం నింబోలి అడ్డ కాచిగూడ కేంద్రంగా కొనసాగుతుంది.. ఈ సంఘానికి బొంతు శ్రీదేవి యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఉమెన్స్ సెల్ అధ్యక్షురాలు ఆదేశాల ప్రకారం అఖిల భారత యాదవ మహాసభ సంఘం ఉమెన్స్ సెల్ అధ్యక్షురాలిగా అమీర్పేట్ లో నివాసం(6-3-840/సి ఎంసి హెచ్ మార్కెట్ ) ఉంటున్న సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత యాదవ్‌కి నియమించిన నియామక పత్రం అందించినట్లు తెలిపారు. మహిళలకు అండగా ఉండే, అక్కల, చెల్లెల, ఇంట్లో కుటుంబ సభ్యురాలుగా ఉండే వనం సంగీత యాదవ్‌కి ఈ పదవి వరించడం సభోనని పలువురు మహిళలు సంతోషపడుతున్నారు.

### రాష్ట్ర కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సులో
# బ్రాహ్మణపల్లి సర్పంచ్





వాస్తవం : మాడుగుల

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన మన కుమ్మరి-శాలివాహన కులానికి చెందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు వార్డు సభ్యుల గౌరవార్థం శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రాజకీయ చైతన్య సదస్సు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కోరుకోరు తిరుపతయ్య (శాలి వాహన) ప్రముఖులు లోకేష్ కుమార్ (ఉత్తర ప్రదేశ్ వైస్ చైర్మన్), ధరం వీర్ ప్రజాపతి (ఉత్తర ప్రదేశ్ మంత్రి), దినేష్ బాయ్ (రాజ్యసభ సభ్యులు - గుజరాత్),గోవింద్ వల్లభ్ దాస్ మహారాజ్ ప్రజాపతి (రాజస్థాన్ పీఠాధిప తులు)పూర్ణచంద్రరావు (రిటైర్డ్ డీజీపీ -- తెలంగాణ ఆంధ్రప్రదేశ్) చేతుల మీదుగా ఘనంగా సత్కరించడం జరిగిం ది.ఈ సదస్సు ద్వారా కుమ్మరి-శాలివాహన కులానికి రాజ కీయంగా మరింత చైతన్యం తీసుకురావడంతో పాటు, ప్రజా ప్రతినిధులకు మార్గనిర్దేశం చేయడంలో ఇది కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

# మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### కేంద్ర ఖాదీ , చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



వాస్తవం : వర్ధన్నపేట

మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మల్లికార్జున స్వామి వారిని వేడుకున్నట్లు కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తెలిపారు. ఆదివారం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఈగ మల్లేశంకు శాలువా కప్పి సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు
# మినరల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



వాస్తవం : వేములవాడ

వేములవాడ రాజన్న శ్రీ భీమేశ్వర ఆలయం వద్ద ఉచిత దర్శనం, కోడెల క్యూ లైనుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో అది గమనించి తనవంతు ఏదయినా చేయాలన్న సంకల్పంతో రాజన్న ఆలయ విశ్రాంత ఉద్యోగి మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులైన ద్వారక శేఖర్ మినరల్ వాటర్ బాటిల్స్ తీసుకుని వచ్చి భక్తులకు ఆదివారంపంపిణీ చేశారు.

## ఆల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

వాస్తవం: రాజేంద్రనగర్

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉండాలనే ఆలోచనతో ఆల్ ఖైర్ సొసైటీ ముందుకు వచ్చి బస్తీలు, కాలనీలలో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని గోల్డెన్ హోమ్స్ డవలపర్స్ నిర్వాహకులు సుజాత్ పటేల్ అన్నారు. ఆదివారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లీం మైనారిటీ హస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సుజాత్ పటేల్ మాట్లాడుతూ... ఈ శిబిరంలో చిన్నపిల్లలు, పెద్దలు, మహిళలకు కావాల్సిన వైద్య సేవలను ఉచితం గా అందజేయడం జరుగుతుందన్నారు. ఉచిత వైద్య సేవలకు ముందుకు వచ్చిన ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు చిన్న పిల్లలకు వచ్చే ఆరోగ్య సమస్యలను ఇక్కడ వైద్యులు గుర్తిస్తారన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేమియా, విటమిన్ లోపాల గురించి డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఆల్ ఖైర్ సొసైటీ ప్రతినిధులు అబ్దుల్ రఫీక్, వికార్ అహ్మద్, రషీద్ సిద్దిఖీ, ఆబేద్ బేగ్, షమీమ్ అహ్మద్ లు మాట్లాడుతూ...చాదర్ ఘాట్, పహడీషరీఫ్ ప్రాంతాలలో గల ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ సహకారంతో నగరంలోని అనేక ప్రాంతాలలో పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు చేయించి మందులను పంపిణీ చేస్తున్నామన్నారు.




అవసరమైన వారికి తక్కువ ధరకే కంటి అద్దాలను అందిస్తున్నామన్నారు. శస్త్ర చికిత్సలు, వివిధ రకాల ఆరోగ్య సేవలను సమకూరుస్తున్నామని చెప్పారు. ఈ శిబిరంలో డాక్టర్ యుషరా సిద్దిఖీ, డాక్టర్ షబనా అంజుమ్, డాక్టర్ పావని, డాక్టర్ సిద్దిఖీ శేరిఫ్ లు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని క్యాంపు ఇంచార్జి బద్రున్నీసా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బుద్వేల్ కుసుమ హరనాధ బాబా మందిరం చైర్మన్ కె. శ్రీనివాస్ గౌడ్, పుంజాల శ్రీనివాస్ గౌడ్, బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఘూస్నీరాణి తదితరులు పాల్గొన్నారు.

---

## చైర్మన్ పీఠంకోసం ఆశపడ్డ నాయకులకు

# జనరల్ స్థానాలు కలిసిచ్చేనా..?

**పోటీదారులందరూ చైర్మన్ పదవి నాకంటే నాకే వస్తదంటూ ప్రచారం**

**అధికార ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు డమ్మీలను పోటీకి దింపుతున్నట్లు**

**ఓటర్లలో మొదలైన బహిరంగ చర్చ**

**మున్సిపల్ ఎన్నికల్లో దళిత బంధు దొంగలను ఓటర్లు గెలవనిచ్చేనా..?**

వాస్తవం : తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ రాగా తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందోనన్న చర్చకు తెరపడింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా పద్ధతిలో వార్డుల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసారు. అయితే చైర్మన్ పదవి జనరల్ కు కేటాయించడంతో చైర్మన్ పదవి ఎవరికి వ స్తుందోనన్న ఉత్కంటకు ఉలిక్కిపడే సమాధానం వచ్చినట్లయింది. దీంతో తిరుమలగిరి మున్సి పాలిటీ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడిపుట్టిం దన్నది వాస్తవం. క్రితంసారి మున్సిపల్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా నాటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ చైర్మన్ పదవికి ఎస్సి మహిళ అయితే పోటీ తక్కువ అని గ్రహించి పార్టీలో ఎవ్వరిని నొప్పిం చకుండా రిజర్వేషన్ మార్పించినట్లు బహిరంగ చర్చ. కానీ ఇప్పుడు పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉన్నది. మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి బీఆరచవతీతీచస్, కాంగ్రెస్ హోరాహోరీగా తలపడే అవకాశాలు కనపడుతున్నాయి. అయితే బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీలో నిలిచే కొందరు అభ్యర్థులు గతంలో దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడ్డట్లు నియోజకవర్గం మొత్తం పెద్ద దుమారం రేగింది. ఈ విషయాన్ని సాక్షాత్తు ఎమ్మెల్యే సామెల్ అనేక సందర్భాల్లో అన్నారు. అధిగాక.! 2023లో సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బిఆర్ ఎస్ పార్టీలో గెలిచిన కొంతమంది కౌన్సిలర్లు తమ రాజకీయ స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం వలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నది. ఈసారి బిఆర్ఎస్ పార్టీ నుండి కొందరు కౌన్సిలర్గా పోటీచే యాలనుకునే ఆశావహులు దళితబంధు పథకంలో సంపాదించిన సొమ్ముతో పెద్దమొత్తంలో డబ్బులు ఖర్చు చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు సమాచారం. ఏదేమైనా ఓటర్లు మాత్రం దళితబంధు దొంగలకు చెంప చెల్లుమనే సమాధానం తప్పదని సమాధానమిస్తున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠం జనరల్ స్థానంగా ఖరారు అవడంతో అన్ని వర్గాలల్లో పెద్ద పంచాయతీ నడుస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు మాత్రం జనరల్ స్థానాల్లో గెలిచే అభ్యర్థులే చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటారని బలంగా నమ్ముతున్నారు. ఏదేమైనా జనరల్ స్థానాల్లో ఇరు పార్టీలనుండి రాజకీయ ఉద్దండులు తలపడనున్నారు. ఎవరు గెలిచినా మావాళ్ళే, నీకోసం మా వాళ్ళను సైతం ఓడగొడతాం అంటూ ఇటీవల సోషల్ మీడియాలో ఓ వార్త చెక్కర్లుకొడుతోంది. అయితే అధికార ప్రతిపక్షాలు ఒకరికోసం ఒకరు సీట్లు సర్దుబాటు చేసుకొని పోటీలో డమ్మీలను బరిలో నిలబెడతారంటు స్థానికుల్లో బహిరంగ చర్చ నడుస్తుంది. దీంతో ప్రజలు ఏ పార్టీని నమ్మే పరిస్థితి లేకుండా పోయింది. తిరుమలగిరి మున్సిపాలిటీలో మొత్తం 15వార్డులు ఉండగా.! 15455 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 7817, పురుషులు 7638 ఓటర్లు ఉన్నారు. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డు జనరల్ మహిళ, 2వ వార్డు బిసి జనరల్, 3వ వార్డు ఎస్సి జనరల్, 4వ వార్డు బిసి మహిళ, 5వ వార్డు జనరల్, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు బిసి జనరల్, 8వ వార్డు జనరల్ మహిళ, 9వ వార్డు జనరల్, 10వ వార్డు ఎస్టీ జనరల్, 11వ వార్డు జనరల్ మహిళ, 12వ వార్డు ఎస్సి మహిళ, 13 వ వార్డు జనరల్ మహిళ, 14 వ వార్డు జనరల్, 15 వ వార్డు ఎస్సి జనరల్ గా రిజర్వ్ అవ్వగా.! అన్ని వార్డుల ఆశావహులు చైర్మన్ పదవి నాదంటే నాదేనంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. ఏదేమైనా ఈసారి పోటీదారులు ఖర్చుకు తగ్గేదేలేదన్నట్లు నేనంటే నేనంటూ చైర్మన్ పదవి కోసం అన్ని వార్డుల పోటీదారులం దరూ పోటీపడుతున్నారన్నది వాస్తవం.

